విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ నిర్ణయము కొరకు ది.08-09-2011న ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు.

1/481- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన చిట్టినగరులో గల బసవ అప్పలస్వామి యం.సి. ఎలిమెంటరీ స్కూలు నందు ఒక రూమ్‌ను జిమ్ నిర్వహించుకొనుటకుగాను శ్రీ యస్. కృష్ణ గారికి లీజుకు ఇవ్వబడినది. సదరు లీజు కాలపరిమితి ఈ క్రింద చూపబడిన విధముగా ముగిసినందున సదరు రూమ్ లీజు కాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్. నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, మరియు ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. అదే విధముగా కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10.3% సర్వీసు టాక్సు కూడా లీజుదారు నుండి వసూలు చేయవలసి వున్నది. ఈ స్కూల్ యొక్క నిర్మాణము 05-12-1998 సం.ములో చేపట్టబడి అందులో ఒక రూమ్‌ను జిమ్‌ను నిర్వహించుకొనుటకు కేటాయించబడినది. లీజుదారుని యొక్క లీజు కాలపరిమితి 9 సం.లు మాత్రమే అయినది. సదరు రూము యొక్క విస్తీర్ణము 170 చ.అ.లు కలిగియున్నది. సదరు రూమ్ వివరములు ఈ దిగువ చూపబడినవి.

| Name of the Lessee and leased place | First allotment date | No. of years com-pleted | Area in Sq. ft. | Lease expiry date | Present rent | 33 1/3% rent enhanced | Rent to be collected Rs. | Service Tax @ 10.3% | Lease period to be extended |
|---|---|---|---|---|---|---|---|---|---|
| S.Krishna Body Builders Gym. Basava Appala Swamy elementary school 1 room (size 10 x 17 =170 Sq.ft) | 1-4-2002 | 9 | 170 | 31-3-2011 | Rs. 1657/- | Rs. 552/- | Rs. 2209/- | Rs. 228/- | 1-4-2011 to 31-3-2014 |

కావున పైన ఉదహరించిన షాపు యొక్క లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారు వారి తీర్మానము నెం.392, తేది: 4-6-2011లో ఈ క్రింది విధముగా తీర్మానించినారు: "ప్రక్కనున్న ప్రయివేటు షాపుల అద్దె విలువలతో ప్రతిపాదిత అద్దె విలువ సమానమని తనిఖీచేసి సర్టిఫికెట్‌తో తదుపరి సమావేశము నందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించియున్నారు".

సదరు తీర్మానము ప్రకారము జిమ్ నిర్వహించుకొను రూముతో బసవ అప్పల స్వామి ఎలిమెంటరీ స్కూల్ చుట్టు ప్రక్కల గల ప్రైవేట్ షాపుల అద్దె విలువలను తనిఖీ చేయగా, సదరు స్కూలు ప్రక్కన గల ప్రైవేట్ షాపుల అద్దె చ.అ.నకు సరాసరి అద్దె రూ.11.95 పైసలుగా కలదు. ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు రెన్యువల్ చేయు రూమ్ యొక్క అద్దె విలువ చ.అ. నకు రూ.12.99 లుగా కలదు. కనుక చుట్టు ప్రక్కన గల సరాసరి అద్దె కన్నా నగరపాలక సంస్థ అద్దె మొత్తమే ఎక్కువగా గలదు.

కావున, ప్రైవేట్ షాపుల యొక్క అద్దె కన్నా, నగరపాలక సంస్థ వారు నిర్ణయించిన అద్దె విలువలు హెచ్చుగా వున్నందున, మరియు స్టాండింగ్ కమీటీ తీర్మానము నెం.408, తేది.14-6-11 నందు పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించియున్నందున సదరు రూమ్ యొక్క లీజు కాల పరిమితి పొడిగించుటకుగాను అనుమతి కొరకు స్థాయీ సంఘము ముందుంచడమైనది. ఈ సందర్భములో స్థాయీ సంఘము వారికి తెలియజేయునదేమనగా సదరు రూమ్ లీజుకిచ్చి ఇప్పటికి 9 సం.లు మాత్రమే అయి యున్నందున మరియు సదరు రూముకు నిర్ణయించబడిన అద్దె విలువలు మార్కెట్ విలువలకంటే ఎక్కువగా యున్నందున, పై రూమ్ యొక్క లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుటకుగాను ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున నెలసరి అద్దె పెంచు విషయములో తగు నిర్ణయము తీసుకొనుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎన్5-293 / 2005)

2/482- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఎన్.టి.ఆర్.షాపింగ్ కాంప్లెక్స్ మరియు సి.వి.ఆర్. కాంప్లెక్స్ నందలి ఈ దిగువ తెలిపిన షాపులకు లీజు కాలపరిమితి వాటికెదురుగా చూపబడిన విధముగా ముగిసినందున సదరు షాపుల లీజు కాల పరిమితి మరియొక మూడు సంవత్సరముల కాలమునకు జి.ఓ.యం.యస్.నెం.389, తేది.24-9-2004 ప్రకారము ప్రస్తుత లీజు షరతుల ననుసరించి, ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెపై 33 1/3 శాతము చొప్పున అద్దెను పెంపుదల చేయవలసివున్నది. మరియు కేంద్ర ప్రభుత్వము వారికి చెల్లించవలసిన 10% సర్వీసు టాక్సు కూడా లీజుదారుల నుండి వసూలు చేయవలసి వున్నది. సదరు షాపుల వివరములు ఈ దిగువ చూపబడినవి.

**1) N.T.R.Shopping Complex:-**

| S No | Shop No. | Name of the Lessee | Shop Extent | Lease first allotted date | No.of years completed | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan - ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 43 | I.lakshmi samrajayamma | 236.25 | 3-3-10 | 1Y, 4M | 6-5-11 | 3544 | 1181 | 4725 | 473 | 7-5-2011 to 6-5-2014 |
| 2 | 52 | Krishna Dst Girijana Sankshema Seva Samathi | 236.25 | 7-5-02 | 9Y, 2M | 6-5-11 | 1056 | 352 | 1408 | 141 | 7-5-2011 to 6-5-2014 |
| 3 | 66 | B.srinivasu | 212.63 | 7-5-05 | 6Y, 2M | 6-5-11 | 1701 | 567 | 2268 | 227 | 7-5-2011 to 6-5-2014 |
| 4 | 88 | C.H.Babuji | 144.12 | 25-5-05 | 6Y, 2M | 19-5-11 | 1025 | 342 | 1367 | 137 | 20-5-2011 to 19-5-2014 |
| 5 | 99 | P.Venkata durga rao | 106.31 | 19-6-04 | 7Y, 1M | 18-5-11 | 1135 | 378 | 1513 | 151 | 19-5-2011 to 18-5-2014 |
| 6 | 103 | V.Subba raju | 118.13 | 7-5-05 | 6Y, 2M | 6-5-11 | 945 | 315 | 1260 | 126 | 7-5-2011 to 6-05-2014 |

**2) C.V.R.Shopping complex:-**

| S. No | Shop No. | Name of the Lessee | Shop Extent | Lease first allotted date | No.of years completed | Lease expiry date | Present rent Rs. | 33 1/3% rent enhan - ced | Rent to be collected Rs. | Service Tax @ 10% | Lease period extended |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | D42 | K.Kalyan Kumar | 181.06 | 5-3-05 | 6Y, 4M | 4-3-11 | 604 | 201 | 805 | 81 | 5-03-2011 To 4-03-2014 |

కావున పైన ఉదహరించిన షాపుల లీజు కాల పరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3 శాతము చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచగా అందుపై స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.326, తేది.05-05-2011లో ఈ క్రింది విధముగా తీర్మానించియున్నారు.

"వాయిదా వేయుచూ 12 సంవత్సరముల పైబడి రెన్యూవల్ చేయుటకు గల కారణములతో సమావేశము నందు ప్రవేశ పెట్టవలసినదిగా తీర్మానించడమైనది".

ఈ సందర్భములో తెలియజేయునదేమనగా సదరు పై షాపులు లీజుకిచ్చి 12 సంవత్సరముల లోపు మాత్రమే అయినది. తదుపరి యన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సు చుట్టు ప్రక్కల గల ప్రైవేట్ షాపుల అద్దె విలువలను తనిఖీ చేయగా, యన్.టి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సు ప్రక్కన గల ప్రైవేట్ షాపుల అద్దె చ.అ.నకు సరాసరి అద్దె రూ.27.25 పైసలుగా కలదు. ప్రస్తుతము నగరపాలక సంస్థ వారు

రెన్యూవల్ చేయు షాపుల యొక్క అద్దె విలువ చ.అ.నకు రూ.31.80 పైసలుగా కలదు. కావున ప్రైవేట్ షాపుల అద్దె కన్నా, నగరపాలక సంస్థ వారు నిర్ణయించిన అద్దె విలువలు హెచ్చుగా ఉన్నాయి. తదుపరి సి.పి.ఆర్ కాంప్లెక్సులో రెన్యూవల్ చేయవలసిన షాపు నెం.డి42 షెడ్యూల్ కులమువారికి కేటాయించినందున G.O.Ms.No.836, M.A, dt.04-12-1980 & G.O.Ms.No.267, M.A, dt.19-5-1989 ప్రకారము వారు చ.అ నకు రూ.2.50పైసలు లేదా ప్రక్కన గల షాపుల అద్దెలో 50% లలో ఏది తక్కువయితే అది చెల్లించవచ్చును. తదుపరి రెన్యూవల్ ప్రతి 3 సం.లకు 33 1/3% చొప్పున పెంచబడుచున్నది.

కావున సదరు పై షాపుల లీజు కాలపరిమితిని మరియొక 3 సంవత్సరముల కాలమునకు పొడిగించుచూ ప్రస్తుతము చెల్లించుచున్న అద్దెను 33 1/3% చొప్పున పెంచుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (N3-4618/96)

3/483- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అజిత్‌సింగ్ నగరులో గల షాదీఖానా ఫంక్షను హాలును శ్రీ కొత్త సాంబశివరావు గారికి ది.22-4-2008 నుండి 21-4-2011 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.408, తేది.16-2-2008 ప్రకారము లీజుకు ఇవ్వబడినది.

ది.4-3-2011 తేది గల తన అర్జీలో శ్రీ కె.సాంబశివరావు గారు సదరు కళ్యాణమండపము యొక్క లీజు కాలము ది.21-4-2011తో ముగియుచున్నందున ఇప్పటి వరకు చెల్లించవలసిన లీజు మొత్తము చెల్లించియున్నాననియూ తనకు మరియొక మూడు సంవత్సరముల కాలమునకు లీజు గతములో పొడిగించినట్లుగా ప్రస్తుతము కూడా పొడిగించవలసినదిగా కోరియున్నారు.

ఈ విషయములో స్థాయీ సంఘము వారికి తెలియజేయునదేమనగా అజిత్‌సింగ్ నగరులో గల షాదీఖానా ఫంక్షను హాలును శ్రీ కొత్త సాంబశివరావు గారికి 27-9-2004 నుండి 26-9-2007 వరకు లీజు మొత్తము సంవత్సరమునకు రూ.83,000/-లు చొప్పున లీజుకివ్వబడినది. సదరు షాదీఖానాను సివిల్ సప్లయి ఆఫీసువారు డి.పి.యల్.సెంటర్లను నిర్వహించుటకు మరియు రేషను కార్డుల పంపిణీ నిమిత్తము ఉపయోగించుకొనియున్నందున కాంపెన్‌సేషన్‌గా 208 రోజులు అధికారుల ఉత్తర్వుల ప్రకారము లీజుకాలమును 27-9-2007 నుండి 21-4-2008 వరకు పొడిగించడమైనది. తదుపరి ది.22-4-2008 నుండి 21-4-2011 వరకు 33 1/3% అద్దె పెంపుదల పై సంవత్సరమునకు లీజు మొత్తమును రూ.1,10,700/-ల చొప్పున లీజుకు ఇవ్వబడినది. లీజు మొత్తము బకాయి లేకుండా చెల్లించియున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్ నెం.389, తేది.24-9-2004 ప్రకారము లీజు కాలమును ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల పై 12 సంవత్సరముల వరకు లీజు పొడిగించవచ్చును.

అందుపై శ్రీ కె.సాంబశివరావు గారు కోరినట్లుగా అజిత్ సింగ్ నగరులో గల షాదీఖానా ఫంక్షను హాలును తదుపరి మూడు సంవత్సరములకు ప్రస్తుత లీజు సొమ్ము రూ.1,10,700/-లపై 33 1/3% అద్దె పెంపుదల చేసి సంవత్సరమునకు రూ.1,47,600/-లు చొప్పున పెంచుతూ, రోజుకు ఒక ఫంక్షనుకు రూ.1,500/-లు చొప్పున అద్దె వసూలు చేసుకొనుటకు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.389 ఎం.ఎ ది.24-09-2004 ప్రకారము మరియొక మూడు సంవత్సరముల కాలమునకు అనగా ది.22-04-2011 నుండి 21-04-2014 వరకు లీజుకు యిచ్చుటకు గాను స్థాయీ సంఘము వారి ముందుంచగా స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.320, తేది: 5-5-2011 నందు వాయిదా వేయుచూ, 12 సంవత్సరముల పైబడి రెన్యువల్ చేయుటకు గల కారణములతో సమావేశమునందు ప్రవేశపెట్టవలసినదిగా తీర్మానించియున్నారు.

జి.ఓ.యం.యస్. నెం.389, తేది: 24-9-2004 ప్రకారము లీజు కాలమును ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% లీజు పెంపుదలపై 12 సంవత్సరముల వరకు లీజును పొడిగించవచ్చును. ఈ లీజుదారునకు సదరు షాధిఖానాను లీజుకిచ్చిన లీజు కాలము 6 సంవత్సరముల 208 రోజులు మాత్రమే పూర్తి అయినది. మరియు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.392, తేది.04-06-2011 ప్రకారము సింగ్‌నగర్ షాధిఖానా చుట్టు ప్రక్కల గల ప్రైవేటు కళ్యాణ మండపములు గానీ ఫంక్షన్ హాల్సు గానీ షుమారు 5 కిలోమీటర్ల పరిధిలో ఏమియూ లేవు. సింగ్ నగర్ ప్రాంతములోనే ప్రముఖ కూడలిలో గల నగరపాలక సంస్థ వారిచే లీజుకివ్వబడిన

గుజ్జల సరళాదేవి కళ్యాణ మండపము యొక్క లీజు విలువను పరిగణలోనికి తీసుకొన్నచో సదరు కళ్యాణ మండపము యొక్క విస్తీర్ణము 5,482 చ.అ అయినందున గుజ్జల సరళాదేవి కళ్యాణ మండపము యొక్క లీజు మొత్తము సం.నకు రూ.4,21,000/-ల ప్రకారము చ.అ.నకు సరాసరి విలువ 77.34 పైసలుగా కలదు. సింగ్ నగర్ ఏరియాలో ప్రముఖ కూడలికి 5 కిలో మీటర్ల దూరములో స్లమ్ ఏరియాకి సమీపములో గల షాధిఖానా లీజుకాలమును పొడిగించుటకుగాను లీజు మొత్తమును పెంపుదల చేయుటకుగాను గుజ్జల సరళాదేవి కళ్యాణ మండపము లీజు మొత్తమునే పరిగణలోకి తీసుకొనవలసియున్నది. గుజ్జల సరళాదేవి కళ్యాణ మండపము లీజు మొత్తము చ.అ.నకు రూ.77.34 పైసలుగాను ప్రస్తుతము లీజుకాలము పొడిగించవలసిన షాధిఖాన లీజు మొత్తమును 33 1/3%ను పెంపుదల చేసిన తదుపరి చ.అ.నకు అద్దె రూ.27.59 పైసలుగా కలదు (షాదిఖానా విస్తీర్ణము 5,348 చ.అ.లు).

కళ్యాణ మండపములకు లీజు మొత్తములను నిర్ణయించుటకుగాను సదరు కళ్యాణ మండపము ఉన్న ప్రాంతము, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యము (బస్ ఫెసిలిటి) మరియు సదరు కళ్యాణ మండపములో గల మౌలిక సదుపాయములు మొదలగు విషయములను పరిగణలోనికి తీసుకొనవలసియున్నది. షాధిఖాన ఫంక్షన్ హాలును శ్రీ కొత్త సాంబశివరావు గారికి ది.29-04-2004 నుండి లీజుకు యివ్వబడినది. లీజు కాలము 12 సంవత్సరముల లోపు మాత్రమే అయివున్నది.

పై తెలిపిన సమాచారము మేరకు షాదిఖానా ఫంక్షన్ హాలు (అజిత్ సింగ్ నగర్) గల ఆవాస ప్రాంతమును దృష్టిలో ఉంచుకొని సదరు లీజు కాలము ది.21-04-2011తో ముగిసియు న్నప్పటికినీ సదరు లీజు ప్రదేశము లీజుదారుని స్వాదీనములోనే ఉన్నందున ప్రస్తుత లీజుదారుడైన శ్రీ కొత్త సాంబశివరావు గారికి మరియొక 3 సంవత్సరములకు అనగా ది.22-4-2011 నుండి 21-4-2014 వరకు పొడిగించుటకుగాను ప్రస్తుతము ఉన్న లీజు సొమ్ముపై 33 1/3% మాత్రమే పెంచుచూ, అనగా రూ.1,47,600/-లకు లీజుకు ఇచ్చు విషయములో స్థాయీ సంఘము వారికి వ్రాసిన ప్రియాంబులు ఆమోదము కొరకు సమర్పించడమైనది.(Rc.N2-1645/2003.)

4/484- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని, గాంధీనగరులో గల కందుకూరి కళ్యాణ మండపమును శ్రీ అల్లం పూర్ణ చంద్రరావు గారికి ది.14-7-2008 నుండి 13-07-2011 వరకు స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.116, తేది.26-6-2008 ప్రకారము సం.నకు లీజు సొమ్ము రూ.7,03,000/-లు చెల్లించు పద్ధతిపై రోజుకు అద్దె రూ.5,000/-లు మించకుండా వసూలు చేసుకొనుటకు లీజుకు ఇవ్వబడినది.

ది.25-6-2011 తేది గల తన అర్జీలో శ్రీ ఎ.పూర్ణ చంద్రరావు గారు సదరు కళ్యాణ మండపము యొక్క లీజు కాలము ది.13-7-2011తో ముగియుచున్నందున ఇప్పటి వరకు లీజు మొత్తము చెల్లించియున్నానియూ తనకు మరియొక మూడు సంవత్సరముల కాలమునకు లీజు మొత్తము పై 33 1/3% పెంచి మరియొక 3 సం.ల కాలమునకు లీజును పొడిగించవలసినదిగా కోరియున్నారు.

ఈ విషయములో స్థాయీ సంఘము వారికి తెలియజేయునదేమనగా శ్రీ కందుకూరి కళ్యాణ మండపమును శ్రీ ఎ.పూర్ణ చంద్రరావు గారికి ది.14-07-2008 నుండి 13-7-2011 వరకు లీజు మొత్తము సంవత్సరమునకు రూ.7,03,000/-లు చొప్పున లీజుకివ్వబడినది. లీజు సొమ్ము మొత్తము బకాయి లేకుండా చెల్లించియున్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్ నెం.389, తేది.24-9-2004 ప్రకారము లీజు కాలమును ప్రతి మూడు సంవత్సరములకు 33 1/3% అద్దె పెంపుదల పై 12 సంవత్సరముల వరకు లీజు పొడిగించవచ్చును.

స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.392, తేది.4-6-2011 ననుసరించి ప్రతిపాదిత కళ్యాణ మండపము యొక్క ప్రస్తుత లీజు మొత్తమును 33 1/3% పెంపుదల చేసిన తదుపరి (రూ.7,03,000 + 2,34,310 = 9,37,310/-) ప్రక్కనున్న ప్రైవేటు కళ్యాణ మండపముల అద్దె విలువలతో పోల్చగా రూ.165.81పైసలుగా ఉన్నట్లు అదే విధముగా ప్రస్తుతము లీజుకాలమును పెంచుటకు ఉద్దేశించిన కళ్యాణ మండపము యొక్క విస్తీర్ణము 5,708 చ.అ.లుగా ఉన్నందున మరియు ప్రస్తుతము పెంచుటకు ఉద్దేశించిన 33 1/3%తో కలిపి చ.అ.నకు 164.20 పై.లుగా ఉన్నది.

కావున సదరు కళ్యాణ మండపమును ప్రస్తుత లీజుదారుడైన శ్రీ.ఎ.పూర్ణ చంద్రరావు గారికి మొదటిసారి లీజుకు ఇచ్చి 3 సంవత్సరములు మాత్రమే అయినందున, మరియొక 3 సం.ల కాలమునకు అనగా ది.14-07-2011 నుండి 13-7-2014 వరకు లీజుకాలము పొడిగించుటకు గాను, ప్రస్తుతము ఉన్న లీజు సొమ్ము రూ.7,03,000/-లు 33 1/3% పెంపుతో కలిపి చ.అ.నకు 165.81 పై.ల చొప్పున లీజు మొత్తము సం.నకు రూ.9,46,500/-లు చొప్పున పెంపుదల చేయుచూ అద్దె రోజుకు రూ.5,000/-లు వసూలు చేసుకొనుటకుగాను ప్రస్తుత లీజుదారుడైన శ్రీ.ఎ.పూర్ణ చంద్రరావు గారికి లీజుకిచ్చు విషయములో స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (N2-22184/2002)

5/485- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన గోవిందరాజులు మార్కెట్ పార్కింగ్ నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టు తేది.24-08-2011తో ముగియుచున్నది. సదరు పార్కింగ్ స్థలమును ఒక సంవత్సర కాలముపాటు అనగా ది.25-08-2011 నుండి ది.24-08-2012 వరకు లీజుకిచ్చుటకుగాను ది.02-08-2011న బహిరంగ వేలము నోటీసు ఈనాడు దిన పత్రిక నందు ప్రచురించడమైనది. సదరు పార్కింగ్ లీజు టెండరు-కం-బహిరంగ వేలములో 26 మంది టెండరు షెడ్యూల్సును కొనియున్నారు. సదరు వేలము నోటీసు ప్రకారము ది.09-08-2011న సీల్డు టెండర్ల రూపాములో 9 మంది దాఖలు చేసినారు. ఈ దిగువ తెలిపిన టెండరుదారులు నిర్ణయింపబడిన EMD మొత్తమును చెల్లించి టెండరు-కం-బహిరంగ వేలము నందు పాల్గొన్నారు.

| S. No | Name of the Tenderer Sarvasri / Smt. | Offset value fixed by the Office Rs. | Amount offered in Sealed Tender Rs. | Amount offered in Open auction Rs. | E.M.D. Paid Rs. |
|---|---|---|---|---|---|
| 1 | Sri Kandimalla Nagi Reddy | 1,58,333/- | **1,78,999/-** | 4,29,000/- | 39,583/- |
| 2 | Sri.A.Shaffi Ahamed | 1,58,333/- | 1,77,786/- | 4,28,000/- | 39,583/- |
| 3 | Sri G.Govinda Raju | 1,58,333/- | 2,16,999/- | 2,40,000/- | 40,000/- |
| 4 | Sri T.Venkata Rao | 1,58,333/- | 3,24,999/- | 4,27,000/- | 39,583/- |
| 5 | Sri L.Vijaya Lakshmi | 1,58,333/- | 2,50,000/- | 3,86,000/- | 40,000/- |
| 6 | Sri G.Narasimha Rao | 1,58,333/- | 1,76,000/- | - | 40,000/- |
| 7 | Sri K.Naga Raju | 1,58,333/- | 3,60,999/- | - | 39,583/- |
| 8 | Sri Y.Thirupathi Reddy | 1,58,333/- | 1,50,000/- | - | 40,000/- |
| 9 | Sri K.Rami Reddy | 1,58,333/- | 1,61,611/- | - | 40,000/- |

పై తెల్పిన స్టేట్‌మెంట్ ప్రకారము తేది: 09-08-2011 సాయంత్రము గం.4.00 లకు జరిగిన బహిరంగ వేలములో హెచ్చు టెండరు మొత్తము ఆఫరు చేసిన శ్రీ కందిమళ్ళ నాగిరెడ్డి గారికి ది:25-08-2011 నుండి 24-08-2012 వరకు గోవిందరాజులు మార్కెట్ పార్కింగ్ నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఇచ్చుటకు మరియు ముందస్తుగా EMD మొత్తము రూపములో చెల్లించిన రూ.39,583/-లుపోను హెచ్చు మొత్తముగా పాడిన రూ.4,29,000/-ల తాలుకు బ్యాలెన్సు రూ. 3,89,417/- చెల్లించవలసినదిగా హెచ్చు టెండరుదారుని కోరుతూ ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ఆమోదించవలసినదిగాను స్థాయీ సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.N2-4050/2003)

6/486- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన బాప్టిస్టుపాలెం కమ్యూనిటీ హాలును ఇప్పటి వరకు కార్పోరేషన్ ఉద్యోగుల ద్వారా నిర్వహించుచూ రోజుకు రూ.150/-లు చొప్పున కావలసిన వారికి వారి అవసరార్ధము అద్దె ప్రాతిపదికన మంజూరు చేయడము జరుగుచున్నది. అందుకుగాను వాచ్‌మెన్‌ను నియమించుట జరిగినది. కానీ సదరు వాచ్‌మెన్‌కు చెల్లించు జీతభత్యములు కూడా వసూలు చేయు అద్దె రూపములో రానందున సామాజిక భవనమును ప్రైవేటు వ్యక్తులకు సాంవత్సరిక ప్రాతిపదికన స్వాధీనము చేసిన తేదీ నుండి ఒక సంవత్సరము కాలము లీజుకిచ్చుటకుగాను టెండరు-కం-బహిరంగ వేలము నోటీసును ది.03-08-2011వ తేదీన సాక్షి దినపత్రిక సిటీ ఎడిషన్ నందు ప్రకటన యివ్వడమైనది. సదరు ప్రకటన ప్రకారము ది.10-08-2011న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించడమైనది. బాప్టిస్టుపాలెం కమ్యూనిటీ హాలునకు 4 గురు టెండరు షెడ్యూల్సును కొనియున్నారు. సదరు వేలము నోటీసు ప్రకారము ది.10-08-2011 సాయంత్రము గం.3.00లలోపు సీల్డు టెండరు రూపములో ఇద్దరు దాఖలు చేసినారు. ఈ దిగువ తెలిపిన టెండరుదారులు నిర్ణయింపబడిన E.M.D. మొత్తమును చెల్లించి టెండరు-కం-బహిరంగ వేలము నందు పాల్గొనియున్నారు.

**1.Baptistpalem Community Hall Plinth Area:-34x33 Sq.ft**

| S. No. | Name of the Tenderer Sarvasri/Smt: | Goodwill fixed by the Office Rs. | Amount offered in Sealed Tender Rs. | Amount offered in Open auction Rs. | E.M.D. Paid Rs. |
|---|---|---|---|---|---|
| 1 | Sri.Y.Prabhuji | 1,00,000/- | 1,02,969/- | 1,01,500/- | 25,000/- |
| 2 | Sri.K.Srinivas | 1,00,000/- | 65,000/- | - | 25,000/- |

పైన తెలియజేసిన విధముగా బహిరంగ వేలములో సదరు ఇద్దరు వ్యక్తులు పాల్గొనక తాము సీల్డు టెండరు ద్వారా తెలియపరచిన మొత్తములకే తాము కట్టుబడి ఉంటామని తెలియజేసియున్నారు. పై తెలిపిన స్టేట్‌మెంట్ ప్రకారము ది.10-08-2011 సాయంత్రం గం.4.00 లకు జరిగిన టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు టెండరు మొత్తములను పరిశీలించగా సీల్డు టెండరు ద్వారా దాఖలు చేసిన శ్రీ వై.ప్రభూజీ గారు హెచ్చు మొత్తముగా రూ.1,02,969/-లు ఆఫరు చేసియున్నారు.

ఈ విషయములో స్థాయీ సంఘము వారికి తెలియజేయునదేమనగా సదరు బాప్టిస్టుపాలెం సామాజిక భవనము యొక్క విస్తీర్ణము 34 x 33 Sq.ft మాత్రమే అయిఉండి షెడ్యూల్డు కులముల వారి కుటుంబముల మధ్య ఉండి వారి సామాజిక అవసరములకు మాత్రమే ఉపయోగపడుచున్నందున రోజువారీ అద్దె కూడా రూ.500/- లకు మించి వసూలు చేయు అవకాశము లేదు మరియు సదరు నిర్మాణము కేవలము హాలుతో మాత్రమే కలిగియున్నందున మరియు 50 మంది మాత్రమే కూర్చొనుటకు అవకాశము కల్గియుండి ఆర్ధికముగా లాభసాటికానందున విజయవాడ నగరపాలక సంస్థ వారు నిర్ణయించిన కనీస ధర కంటే ఎక్కువగానే సదరు పాటదారుడు సీల్డు టెండరులో Quote చేసినందున స్వాధీనము చేసిన తేదీ నుండి ఒక సంవత్సర కాలము వరకు అమలులో ఉండులాగున సదరు బాప్టిస్టుపాలెం సామాజిక భవనమును సీల్డు టెండరు ద్వారా హెచ్చు మొత్తముగా దాఖలు చేసిన శ్రీ వై.ప్రభూజీ అను వారికి అనుమతి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందు ఉంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది (ఆర్.సి.ఎన్2-102666/08)

7/487- సర్కిల్-2 పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల సర్వీసులు మరియు ఫైర్ డిపార్టుమెంట్ నిర్వహణ కొరకు స్థాయీ సంఘము వారు రూ.42.26 లక్షలు స్థాయీ సంఘము తీర్మానము నెం.395, తేది.04-06-2011లో మంజూరు చేసియున్నారు. సదరు మంజూరు కాలము 31-07-2011తో ముగియుచున్నది.

సర్కిల్-2 పరిధిలో జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం. పథకంలో అనేక మంచినీటి రిజర్వాయర్లు పైపు లైన్లు, భూగర్భ మురుగునీటి పారుదల పైపు లైన్లు ఏర్పాటు చేయడమైనది. ఈ రిజర్వాయర్ల నందు 3 షిఫ్టులలో సిబ్బందిని నియమించుటకు మరియు పైపులు రిపేరు చేయుటకు సిబ్బంది కావలసియున్నది. కావున సర్కిల్-2 పరిధిలోని మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల, ఫైర్ డిపార్టుమెంట్ నిర్వహణ కొరకు ఈ క్రింది విధముగా కాంట్రాక్ట్ వర్కర్ల సేవలు అవసరమై ఉన్నది.

| క్రమ సంఖ్య | సర్కిల్ నెం. | పని వివరము | కాంట్రాక్టు లేబరు సంఖ్య | రేటు ప్రస్తుత SSR ప్రకారము | ఒక రోజుకు అగు మొత్తము |
|---|---|---|---|---|---|
| 1 | సర్కిల్-2 | వాటర్ సప్లై, యు.జి.డి. (స్కిల్డ్) | 11 | 361.20 | 3,973.20 |
| 2 | | వాటర్ సప్లై, యు.జి.డి.(సెమీ స్కిల్డ్) | 41 | 331.80 | 13,603.80 |
| 3 | | వాటర్ సప్లై, యు.జి.డి.(అన్-స్కిల్డ్) | 105 | 274.40 | 28,812.00 |
| 4 | | ఫైర్ డిపార్ట్‌మెంట్ (అన్ స్కిల్డ్) | 4 | 274.40 | 1,097.60 |
| **మొత్తము** | | | 161 | | **47,486.60** |
| ఇ.యస్.ఐ. నిమిత్తము @ 4.75% | | | | | 2,255.61 |
| ఇ.పి.ఎఫ్. నిమిత్తము @ 13.61% | | | | | 6,462.92 |
| **మొత్తము** | | | | | **56,205.13** |

88 రోజులకు కావలసిన మొత్తము (రూ.56,205.13 x 88 రోజులు) = రూ.49,46,051.44

= రూ.49.46 లక్షలు

సర్కిల్-2 పరిధిలో నీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల, ఫైర్ డిపార్ట్‌మెంటు నిర్వహణ కొరకు 109 నెం.ల మజ్దూర్లు, 11 నెం.ల స్కిల్డ్, 41 నెం.ల సెమీ స్కిల్డ్ కాంట్రాక్టు వర్కర్ల సేవలు వినియోగించుటకుగాను వారి వేతనములు ది.1-08-2011 నుండి 89 రోజులకు సుమారు రూ.49.46 లక్షలు వ్యయము అగును. సదరు సర్వీసులు నిర్వహణకు అగు వ్యయము రూ.49.46 లక్షలు మంజూరు చేయుటకు మరియు కార్మికులకు నిర్ణయించబడిన కనీస వేతనం అమలు చేయునట్లు స్థాయీ సంఘము వారి ఆమోదము కోరుచూ స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.E11-141709 / 2011).

8/488- విజయవాడ నగరపాలక సంస్థ వెహికల్ డిపో నందు కార్పోరేషన్ వారి వాహనముల యొక్క రిపేర్లు నిమిత్తము వివిధ కేటగిరిలలో మెకానిక్‌లు, వెల్డర్లు, ఎలక్ట్రీషియన్, పెయింటరు మరియు హెల్పర్లు యొక్క వినియోగము కాంట్రాక్టర్లు ద్వారా పై కేటగిరిలలో కార్పోరేషను సిబ్బంది పోగా యింకనూ అవసరమైన వారిని వినియోగించుచున్నాము. వీరికి సంబంధించి మొత్తము 35 మంది యొక్క అవసరము అగుచున్నది. వీరికి అగు ఖర్చు SSR Rates 2011-2012 ప్రకారముగా అంచనాలు ఈ క్రింది విధముగా వేయడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరము | కాంట్రాక్టు లేబరు సంఖ్య | రేటు ప్రస్తుత ఎస్.ఎస్.ఆర్ ప్రకారము | ఒక రోజుకు అగు మొత్తము |
|---|---|---|---|---|
| 1 | మెకానిక్‌లు | 9 | రూ.399.00 | రూ.3,591-00 |
| 2 | వెల్డర్లు | 3 | రూ.399.00 | రూ.1,197-00 |
| 3 | ఎలక్ట్రీషియన్ | 6 | రూ.399.00 | రూ.2,394-00 |
| 4 | పెయింటరు | 1 | రూ.399.00 | రూ.399-00 |
| 5 | హెల్పర్లు | 16 | రూ.364.00 | రూ.5,824-00 |

వీరికి డి.15-09-2011 నుండి 184 రోజులకు వేతనాలు చెల్లించుటకు సుమారు రూ.29.20 లక్షలు ఖర్చు అగును. కావున సదరు వారికి 6 నెలల కాలమునకు వేతములు చెల్లించుట కొరకు అగు ఖర్చు రూ.29,20,000/-లు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి మంజూరు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.వి.1-147087 / 2009)

9/489- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో రోజుకు 500 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అగుచున్నది. వాటిని మూసి వుంచిన డంపర్ బిన్నులు, డంపర్ వెహికల్స్ ద్వారా చెత్తను సింగ్‌నగర్‌లోని ట్రాన్స్‌ఫర్ స్టేషన్ కు తరలించి పెద్ద టిప్పర్ల ద్వారా పాతపాడు శానిటరి లాండ్ ఫిల్ వద్దకు తరలించుచున్నాము. విజయవాడ నగరపాలక సంస్థ JNNURMలోని MSW Project ద్వారా 30 డంపర్ ప్లేసర్స్ వాహనములు మరియు 12 పెద్ద టిప్పర్లు మరియు 14 చిన్న టిప్పర్లు కొనుగోలు చేసినాము. ఈ వాహనములకు సంబందించి డ్రైవర్లు మరియు క్లీనర్లు అవసరము వున్నందువలన సదరు ఛీఫ్ మెడికల్ ఆఫీసరు ఆఫ్ హెల్త్ గారు 62 మంది డ్రైవర్లు, 62 మంది క్లీనర్లు అవసరమగునని తెలిపియున్నారు. వారికి 2.5 నెలల కాలమునకు జీతములు చెల్లించుటకు రూ.43,92,000/-లు ఖర్చు అగుచున్నది. (SSR Rates 2011-2012 సంవత్సరములో డ్రైవర్ కు రోజుకు రూ.434/- మరియు క్లీనరు కు రూ.364/-), కావున 62 మంది డ్రైవర్లు, 62 మంది క్లీనర్లకుగాను 2.5 నెలల కాలమునకు జీతములు చెల్లించుట కొరకు అగు ఖర్చు రూ.43,92,000/-లు నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి మంజూరు చేయుటకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్13-124630/2009)

10/490- అకౌంట్సు విభాగములో అనుభవమున్న శ్రీ వి.శ్యామ్ ప్రసాద్‌ను విజయవాడ నగరపాలక సంస్థ నందు అకౌంట్సు సెక్షనులో అకౌంట్సు అసిస్టెంటుగా JnNURM విభాగమునకు చెందిన అకౌంట్సు చూచుటకుగాను కాంట్రాక్టు పద్దతిపై లోగడ నియమించడమైనది. సదరు పై అకౌంట్సు అసిస్టెంటు కాంట్రాక్టు కాల పరిమితి డి.12-07-2011 నాటికి ముగిసినది. ఇప్పటివరకు అకౌంట్సు అసిస్టెంటుకు నెలకు రూ.6,500/-లు చెల్లించుట జరుగుచున్నది.

కావున అకౌంట్సు అసిస్టెంటు యొక్క అనుభవమును మరియు JnNURM అకౌంట్సు నందు అతని యొక్క పని అవసరమును దృష్టిలో పెట్టుకొని అతని కాంట్రాక్టు గడువును డి.13-07-2011 నుండి ఒక సంవత్సర కాలము వరకు పొడిగించుటకును మరియూ అతనికి ప్రస్తుతము చెల్లించుచున్న రెమ్యునరేషన్‌ను నెలకు రూ.6,500/-ల చొప్పున అనగా సంవత్సరమునకు రూ.78,000/-లు జనరల్ నిధుల నుండి చెల్లించుటకును, అమలులో ఉన్న కాంట్రాక్టు సిబ్బంది నియమ నిబంధనల ప్రకారము అవసరమైనచో అతనిని తొలగించుటకు కమీషనరు గారికి అధికారము ఇవ్వవలసినదిగా స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.C6-61088 / 06)

11/491- శ్రీ యం.డి. గాలీబ్ గారు వారి యొక్క దరఖాస్తు తేది:09-05-2011 నందు హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్‌లోని షాపు నెం.44 నందు తాను మరియు శ్రీ సాదె సుభాని కుమార్ గారు కలసి జాయింటుగా పూల వ్యాపారము చేయుచున్నా మనియూ, కానీ శ్రీ సాదె సుభాని కుమార్ గారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ సాదె సుభాని కుమార్ గారు వారి యొక్క దరఖాస్తు తేది.09-05-2011 నందు సదరు షాపు నెం.44ను శ్రీ యం.డి. గాలీబ్ గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీ యం.డి.గాలీబ్ గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.1,195/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.28,680/-లు డి.డి.నెం.184644, తేది:19-4-2011 ద్వారా చెల్లించినారు(బి.ఏ.నెం.710,తేది:7-6-2011).

2. పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకార పత్రములను కూడా యిచ్చియున్నారు.

ఈ విషయములో స్థాయీ సంఘము వారికి తెలియజేయునదేమనగా సదరు షాపును మొదటిగా తేది.01-05-2004న కేటాయించబడి ఇప్పటికి 6 సం.లు మాత్రమే పూర్తి అయివుండి దరఖాస్తుదారు శ్రీ యం.డి గాలీబ్ గారు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 1-5-2010 నుండి 30-4-2013 వరకు అమలులో ఉన్న నెలసరి అద్దె రూ.1,195/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. అదే విధముగా సదరు షాపునకు 8/2011 వరకు అద్దె కూడా చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ యం.డి.గాలీబ్ గారు సదరు షాపునందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్ లోని షాపు నెం.44కు ప్రస్తుత లీజుదారైన శ్రీ సాదె సుభాని కుమార్ గారి పేరు తొలగించి శ్రీ యం.డి.గాలీబ్ గారి పేరుతో మార్పు చేయుటకు అనుమతి నిమిత్తం స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్1-120779/2011)

12/492- శ్రీ లంకలపల్లి భానుచందర్ అను వారి యొక్క దరఖాస్తు తేది:13-05-2011 నందు రాజీవ్ గాంధీ హోల్ సేల్ కూరగాయల మార్కెట్ లోని షాపు నెం.L3 నందు తాను మరియు శ్రీ పాశం రామారావు & సన్స్ గారు కలిసి జాయింటుగా కూరగాయల వ్యాపారము చేయుచున్నా మనియూ, కానీ శ్రీ పాశం రామారావు & సన్స్ గారు వ్యాపారము నుండి వైదొలగి సదరు షాపును తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ పాశం రామారావు & సన్స్ గారు వారి యొక్క దరఖాస్తు తేది.09-05-2011 నందు సదరు షాపు నెం. L3ను శ్రీ లంకలపల్లి భానుచందర్ గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387 తేది:8-2-2001 ననుసరించి శ్రీలంకలపల్లి భానుచందర్ గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.5,057/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్టు నిమిత్తం రూ.1,21,368/-లు డి.డి.నెం.184979, 184980, 184981, తేది:26-05-2011 ద్వారా చెల్లించినారు. (బి.ఏ. నెం.716, 717, 718, తేది:07-06-2011). 2. పార్టనర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకార పత్రమును యిచ్చియున్నారు.

ఈ విషయములో స్థాయీ సంఘము వారికి తెలియజేయునదేమనగా ఈ షాపు యొక్క లీజు మొదటిగా 2001వ సం.లో ఇవ్వబడి ప్రస్తుతము 12 సం.ల లోపు మాత్రమే అయివుండి తేది.31-10-2013 నాటికి మొత్తము 12 సం.లు పూర్తి అగును. కనుక దరఖాస్తుదారు శ్రీ లంకలపల్లి భానుచందర్ గారు షాపు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజుకాలము 1-11-2010 నుండి 31-10-2013 వరకు మాత్రమే అమలులో ఉన్నందున మరియు తేది.31-10-2010 నాటి నెలసరి అద్దె విలువలపై 33 1/3% వరకు పెంచబడియున్నందున నెలసరి అద్దె రూ.5,057/-లు చొప్పున మ్యూటేషను ఫీజుగా నిర్ణయించిన మొత్తమును చెల్లించియున్నారు. సదరు షాపునకు 8/2011 వరకు అద్దె కూడా చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ లంకలపల్లి భానుచందర్ గారు సదరు షాపు నందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో రాజీవ్ గాంధీ హోల్ సేల్ కూరగాయల మార్కెట్ లోని షాపు నెం. L3 ప్రస్తుత లీజుదారైన శ్రీ పాశం రామారావు & సన్స్ గారి పేరు తొలగించి శ్రీ లంకలపల్లి భానుచందర్ గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి అనుమతి కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎన్1-124094 / 2011)

13/493- శ్రీ పాతూరి వెంకట రమణ మూర్తి వారి యొక్క దరఖాస్తు తేది:2-5-2011 నందు సి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్సులోని క్యాంటీన్ బ్లాక్ నందు తాను మరియు శ్రీ ఆలపాటి శ్రీరాం గారు కలసి జాయింటుగా వ్యాపారము చేయుచున్నామనియూ, కానీ శ్రీ ఆలపాటి శ్రీరాం గారు అనారోగ్య కారణముల వలన వారు వ్యాపారము నుండి వైదొలగి సదరు క్యాంటీన్ బ్లాక్‌ను తనకు దఖలు పరచినారనియూ కనుక నగరపాలక సంస్థ రికార్డులలో తన పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు. శ్రీ ఆలపాటి శ్రీరాం గారు వారి యొక్క దరఖాస్తు తేది.2-5-2011 నందు సదరు క్యాంటీన్ బ్లాక్‌ను శ్రీ పాతూరి వెంకట రమణ మూర్తి గారి పేరుతో మార్పు చేయవలసినదిగా కోరియున్నారు.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.387, తేది:8-02-2001 ననుసరించి శ్రీ పాతూరి వెంకట రమణ మూర్తి గారు వారి పేరు మార్పు నిమిత్తము నెలసరి అద్దె రూ.80,911/-లు చొప్పున 1. మ్యూటేషను ఫీజుగా 18 నెలల అద్దె మరియు 6 నెలల సెక్యూరిటీ డిపాజిట్లు వెరశి రూ.19,41,864/-లు డి.డి.నెం.1) 621468, 2) 621469, 3) 621470, 4) 621474; తేది:28-04-2011న (బి.ఏ.నెం.361 నుండి 364 వరకు; తేది:13-5-2011) S.B.I. చలానా నెం.01000 తేది: 3-6-2011న చెల్లించినారు. 2. పార్టరర్ షిప్ డీడ్ 3. రిటైరింగ్ పార్టనర్ వద్ద నుండి అంగీకార పత్రము ఇచ్చియున్నారు.

దరఖాస్తుదారుడైన శ్రీ పాతూరి వెంకట రమణ మూర్తి గారు సి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్స్‌లోని క్యాంటీన్ బ్లాక్‌నకు పేరు మార్పిడి నిమిత్తం దరఖాస్తు చేసిన నాటికి గల లీజు కాలము ముగింపు నాటికి గల నెలసరి అద్దె రూ.80,911/-లు చొప్పున మ్యూటేషను ఫీజు పై విధముగా చెల్లించియున్నారు. సదరు క్యాంటీన్ బ్లాకునకు 5/2011 వరకు అద్దె చెల్లించియున్నారు. ప్రస్తుతము శ్రీ పాతూరి వెంకట రమణ మూర్తి గారు సదరు క్యాంటీన్ బ్లాక్ నందు వ్యాపారము చేయుచున్నారు. కనుక నగరపాలక సంస్థ రికార్డులలో సి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్సులోని క్యాంటీన్ బ్లాక్‌నకు ప్రస్తుత లీజుదారుడైన శ్రీఆలపాటి శ్రీరాం గారి పేరు తొలగించి శ్రీ పాతూరి వెంకట రమణ మూర్తి గారి పేరుతో మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచగా, స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.393, తేది.04-06-2011 నందు "లీజు కాలము ముగిసినందున ముందుగా కాలపరిమితి పొడిగింపు చేసుకొననందున పేరు మార్పును పున పరిశీలించవలసినదిగా తీర్మానించియున్నారు".

సదరు తీర్మానము ననుసరించి సి.వి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సులోని క్యాంటీన్ బ్లాక్ యొక్క లీజుకాలమును ప్రస్తుత అద్దె రూ.80,911/-లపై 33 1/3% పెంపుదల చేయుచూ ది.20-05-2011 నుండి 19-05-2014 వరకు రూ.1,07,879/-ల లీజు మొత్తముపై పొడిగించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరగా సదరు సి.వి.ఆర్ షాపింగ్ కాంప్లెక్సు చుట్టుప్రక్కల గల ప్రైవేటు షాపుల అద్దె విలువ చ.అ.నకు 23.79 పైసలుగా ఉన్నందున స్థాయీ సంఘము వారు తీర్మానము నెం.436, తేది.04-08-2011 నందు అద్దె విలువ చ.అ.నకు రూ.25/- చొప్పున పెంపుదల చేయుచూ 3 సం.ల కాలమునకు పొడిగింపు చేయుచూ ఆమోదించియున్నారు.

సదరు పై తీర్మానము ప్రకారము సి.వి.ఆర్. షాపింగ్ కాంప్లెక్సు నందలి క్యాంటీన్ బ్లాక్ యొక్క లీజుకాలము ది.20-05-2011 నుండి ది.19-05-2014 వరకు 3 సం.ములు పొడిగించబడినందున, ది.02-05-2011 తేది గల శ్రీ ఆలపాటి శ్రీరామ్ మరియు పాతూరి వెంకట రమణమూర్తి గార్ల దరఖాస్తులను పరిగణనలోనికి తీసుకొని సదరు క్యాంటీన్ బ్లాక్‌ను ప్రస్తుత లీజుదారుడైన శ్రీ ఆలపాటి శ్రీరామ్ గారి పేరును తొలగించి శ్రీ పాతూరి వెంకట రమణ మూర్తి గారి పేరుతో లీజు మార్పు చేయు నిమిత్తం స్థాయీ సంఘము వారి ముందుంచబడిన ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.ఎన్3-119826 / 2011)

14/494- హోల్‌సేల్ ఫ్లవర్ మార్కెట్‌లోని ఈ క్రింద తెలియజేసినవారు పేరు మార్పు నిమిత్తము ఆయా షాపుల ఒరిజినల్ లీజు దారులు తమ భాగాస్వామ్యపు హక్కులను వదులుకొని, సదరు షాపులను ప్రస్తుత లీజుదారులకు (కాలము నెం.4లో) దఖలుపరచినందున పేరు మార్పు చేయుటకు అవసరమైన డాక్యూమెంట్లు అనగా లీజుదారుని అంగీకార పత్రములు, వ్యాపార భాగాస్వామ్య

విరమణ అంగీకార పత్రములు మరియు మ్యూటేషన్ ఫీజులను క్రింద తెలిపిన డి.డిల రూపములో (కాలము నెం.6లో) చెల్లించినారు. సదరు మొత్తములను నగరపాలక సంస్థ నిధులకు జమచేయబడినవి. కౌన్సిల్ వారి తీర్మానము నెం.387, తెది.8-2-2001 ననుసరించి పేరు మార్పు నిమిత్తము 6 నెలల అద్దె సెక్యూరిటీ డిపాజిట్టుగా మరియు 18 నెలల అద్దె మ్యూటేషన్ ఫీజుగా (కాలము నెం.8) చెల్లించినారు.

| Sl.No | Shop No. | Name of the Original lessess | Name of the present lessess | Monthly Rent Rs | D.D.No/ V.M.C. chalan. No & Date | Amount paid mutation Fees for 18 months & 6 months Security deposit rent Rs. | Total Amount Rs | Lease period |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 9 | 10 |
| 1 | 27 | K.Satyannarayana | Sk. Fazulunnisa | 1,195/- | 809871, 23-7-2011 | 21510/- 7170/- | 28680/- | 1-5-2010 to 30-4-2013 |
| 2 | 70 | G.Suhas Babu | Ch.Jaya Lakshmi | 1,195/- | 974268, 22-8-2011 | 21510/- 7170/- | 28680/- | 1-5-2010 to 30-4-2013 |
| 3 | 38 | G.Siva Prasad | D.Vidyasagar | 1,195/- | 185628 & 185627, 26-8-2011 | 21510/- 7170/- | 28680/- | 1-5-2010 to 30-4-2013 |
| 4 | 63 | V.Varamma | N.Venu Madhav | 1,195/- | 126736 & 126735, 3-9-2011 | 21510/- 7170/- | 28680/- | 1-5-2010 to 30-4-2013 |
| 5 | 42 | Adapa Lakshmi | S.Appala narasamma | 1,195/- | 185649 & 185650, 30-8-2011 | 21510/- 7170/- | 28680/- | 1-5-2010 to 30-4-2013 |

హోల్ సేల్ పూల మార్కెట్ నిర్మాణము 2004వ సం.లో జరిగిన తదుపరి షాపులు కేటాయింపు చేసినందున పై తెలిపిన అసలు లీజుదారులకు మొత్తము లీజుకాలము 12 సం.లు మించియుండలేదు. జి.ఓ.యం.యస్. నెం.389, తేది.24-9-2004 ప్రకారము లీజుకాలము 12 సం.లు మించియుండలేదు. ప్రస్తుతము సదరు షాపులందు పేరు మార్పు కోసం దరఖాస్తు చేసిన వారు (కాలమ్ నెం.4) వ్యాపారము చేయుచున్నారు. వారు 9/2011 వరకు అద్దెలు చెల్లించియున్నారు.

కావున పై తెలిపిన 5 షాపుల అసలు లీజుదారుల పేర్లు నుండి (కాలము నెం.3) నుండి ప్రస్తుతము సదరు షాపులందు వ్యాపారము చేయుచున్న వారి పేరుకు (కాలము నెం.4) మార్పు చేయుటకుగాను స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(ఎస్1-120779/2011)

